క్లుప్తంగా

నిరుపేదలకు సేవ చేయడమే ధ్యేయం



నేత్ర వైద్య శిబిరంలో చైర్మన్ హన్మాండ్లు

రాయికల్: నిరుపేదలకు సేవ చేయడమే ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. పట్టణంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 300 మందికి పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. అనంతరం కాటిపల్లి రాంరెడ్డి, లత వివాహ దినోత్సవం సందర్భంగా నిరుపేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో డీసీలు మ్యాకల రమేశ్, బత్తిని భూమయ్య, అధ్యక్షుడు కొమ్ముల ఆదిరెడ్డి, ప్రధానకార్యదర్శి మోసారపు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

వసతులు కల్పించాలి



వినతిపత్రం అందజేస్తున్న ముస్లింలు

రాయికల్: రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలోని మసీదులు, ఈద్గా వద్ద మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ సోమవారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మహ్మద్ షాకీర్, మున్ను, ఖలీం, సోహెల్, సల్మాన్, అబు తదితరులు పాల్గొన్నారు.

వృక్షశాస్త్రంలో పట్టుసాధించాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సత్యనారాయణ

జగిత్యాల: విద్యార్థులు వృక్షశాస్త్రంలో పట్టు సాధించాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ అన్నారు. సోమవారం కళాశాలలో వృక్ష శాస్త్ర నూతన సాంకేతికతపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి వృక్ష శాస్త్రంలో అన్ని మెలకువలు నేర్చుకోవాలని, నూతన విజ్ఞానాన్ని పొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ అస్మా తహసీం, చంద్రయ్య, తిరుపతి పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు చెల్లించాలి



ఆందోళన చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

జగిత్యాల: మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రూ.10 వేల జీతం వెంటనే చెల్లించాలని, కోడిగుడ్లకు అదనపు బడ్జెట్ కేటాయించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సరిత, నర్సవ్వ, రమేశ్ పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన సీనియర్ సిటిజన్స్

జగిత్యాల/కోరుట్ల: ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ రాంబాబును జగిత్యాలలో, కోరుట్లలో ఆర్డీవో ఆనంద్‌కుమార్ ను సీనియర్ సిటిజన్స్ కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధులైన తల్లిదండ్రులను నిరాధరించినా.. వేధింపులకు గురిచేసినా జైలుశిక్ష పడుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు హరి అశోక్‌కుమార్, హన్మంతరెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సోషల్ ఆడిట్ సభ

కొండగట్టు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనుల్లో సిబ్బంది అవకతవకలు బయటపడ్డాయి. 2022–23 సంవత్సరానికి చేపట్టిన పనులకు సోమవారం సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డీఆర్డీవో మదన్‌మోహన్ హాజరయ్యారు. గ్రామాల్లో జరిగిన అవకతవకలను తనిఖీ బృందం వివరించింది. గ్రామాల్లో జరిగిన అక్రమాలకు రూ.57,717 రికవరీ కోసం అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

అభివృద్ధి నిధుల విడుదలకు కృషి

- ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల: మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారానికి టీయూఎఫ్ఐడీసీ నిధుల విడుదలకు ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అధ్యక్షతన సోమవారం మున్సిపల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 13 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పట్టణ అభివృదిధకి పార్టీలకు అతీతంగా కలిసి కట్టుగా కృషి చేద్దామన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ అన్నం లావణ్య మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రారంభం అవుతున్నందున తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పవన్, కమిషనర్ బి. తిరుపతి, డీఈఈ అభినయ్, ఏఈ లక్ష్మి, టీపీవో ప్రవీణ్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఆలయ భూములు కాపాడాలని వినతి

పట్టణంలో అన్యక్రాంతమవుతున్న దేవాలయ భూములను కాపాడాలని మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేశ్ ఎమ్మెల్యే సంజయ్‌ను కోరారు. సోమవారం మున్సిపల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. పట్టణంలో శివాజీ విగ్రహం, మాజీ మంత్రి జువ్వాడి విగ్రహ ఏర్పాటుకు బీజేపీ సానుకూలంగా ఉందన్నారు.

రంజాన్‌కు ఏర్పాట్లు చేయాలని కమిషనర్‌కు వినతి

రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలో తగిన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఏఐఎంఐఎం పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ సాబీర్ వినతి పత్రం సమర్పించారు. అన్ని మజీదులు, దర్గాల వద్ద పెరిగిన పిచ్చి మొక్కలు తొలగింపజేయాలని, నీటి వసతి, విద్యుత్ కొరత లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న విప్

మేడిపల్లి: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌అన్నారు. భీమారం మండలంలోని మోత్కురావుపేట, రాజలింగంపేట, రత్నలపల్లె సోమవారం పర్యటించి గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. గోవిందారం, రాజలింగంపేట గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల పనితీరు తెలుసుకుని విద్యార్థులకు స్వీట్లు పంచారు. మహిళా సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యేకు సన్మానం చేశారు. గోవిందారంలో పల్లె దవాఖానాకు శంకుస్థాపన చేశారు. పసునూర్‌లో కాంగ్రెస్ నాయకుడు దాసరి రమేశ్ తండ్రి మరణించగా అంత్యక్రియల్లో పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం దేశాయిపేటలో సరస్వతీ జాతర, భీమారంలో భీమేశ్వరస్వామి జాతరలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు నరేశ్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, నాయకులు లచ్చా నాయక్, దుంపేట నర్సయ్య, పుల్లూరి దేవయ్య, తోకల నర్సయ్య, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు షీటీం నిరంతర కృషి



అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

జగిత్యాలక్రైం: మహిళల రక్షణ కోసం షీటీం నిరంతర కృషి చేస్తుందని షీటీం ఏఎస్సై అలీబేగ్ అన్నారు. పట్టణంలోని చైతన్య స్కూల్‌లో సోమవారం షీం టీం ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై జరిగే నేరాలపై వెంటనే బాధితులు పోలీసులను సంప్రదించాలని, మహిళల రక్షణకు, వారిపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు షీటీం నిరంతరం పనిచేస్తోందన్నారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకొచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలు యువతులు ఏలాంటి సమస్య ఉన్నా నిర్భయంగా షీటీం నంబర్ 87126707838కి సంప్రదించాలన్నారు. సామాజిక మాధ్యమాలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1930, లేదా డయల్ 100కు కాల్ చేసి సమాచారం అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళా కానిస్టేబుళ్లు సౌజన్య, పూజిత, మంజుల పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



ఎంపీ సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు

సారంగాపూర్: నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో మరోసారి విజయం సాధించడానికి కష్టపడి పనిచేయాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. సోమవారం బీర్‌పూర్ మాజీ సర్పంచ్ గర్షకుర్తి శిల్ప రమేశ్, కోమన్‌పల్లి మాజీ సర్పంచ్ సీపతి రమేశ్ పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో బీజేపీ 400 స్థానాలను గెలుచుకోబోతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

అధికారుల గైర్హాజరుపై సభ్యుల ఆగ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శోభ

పెగడపల్లి: మండల సర్వసభ్య సమావేశానికి హాజరై సభ్యులు ప్రస్తావించిన ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు హాజరుకాకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఎంపీపీ శోభ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పలుశాఖల అధికారులు గైర్హాజరు కావడంతో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం మూడు నెలలకోసారి నిర్వహిస్తున్న మండల సమావేశాలకు సంబంధిత అధికారులు రాకుండా వారి కార్యాలయ సిబ్బందిని పంపించడంపై ఎంపీటీసీలు అసహనం వ్యక్తం చేశారు. ఐకేపీ, విద్యాశాఖ, పశువైద్యశాఖల నుంచి హాజరు కావాల్సిన అధికారుల స్థానంలో కిందిస్థాయి సిబ్బంది హాజరయ్యారు. దీంతో ఆయా శాఖల నుంచి కావాల్సిన సమాచారం రాక పోవడంతో ఎంపీటీసీలు అంజయ్య, రవి మండిపడ్డారు. ల్యాగలమర్రిలోని గుండ్లపల్లెవాడలో విద్యుత్ స్తంభాలు వేయాలని ఎన్నోసార్లు అధికారులను కోరుతున్న స్పందన లేదని ఎంపీటీసీ అంజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెల యూనిట్లకు డీడీలు చెల్లించి మూడేళ్లు దాటినా నేటికి లబ్ధిదారులకు గొర్రెలు రాలేదని గొర్రెలు ఇవ్వనిపక్షంలో కనీసం వారు చెల్లించిన డబ్బులు వడ్డీతోసహ చెల్లించాలని ఎల్లాపూర్ ఎంపీటీసీ రవి డిమాండ్ చేశారు. లింగాపూర్ నుంచి జగిత్యాల, దీకొండ నుంచి ల్యాగలమర్రి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ఎంపీటీసీలు శోభ, అంజయ్య ఆర్టీసీ అధికారులను కోరారు. మండలంలో మిషన్ భగీరథ పనితీరు అస్తవ్యస్తంగా ఉందని నీరు సక్రమంగా సరఫరా కావడం లేదని, ఇలాయితే వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడాల్సి వస్తోందని సభ్యులు పేర్కొన్నారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ శోభ అధికారులకు సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. వైస్ ఎంపీపీ గంగాధర్, నంచర్ల విండో చైర్మన్ వేణుగోపాల్, ఎంపీడీవో రామ్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో మహేందర్, వైద్యాధికారి నరేశ్, ఏఈలు శ్రీనివాస్, షంశేర్ అలీ, ఆదిత్య, మధు, ఏవో విలీన, కీర్తిమా, సురేశ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మహేశ్వరి, సుభద్ర, సూపరింటెండెంట్ చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వ పాపం రైతులకు శాపం



పంప్‌హౌజ్ పనులు పరిశీలిస్తున్న నాయకులు

వెల్గటూర్ : గత ప్రభుత్వం చేసిన పాపంతో పంట పొలాలు ఎండిపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వంపై నెపం నెట్టేసే ప్రయత్నం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ నాయకులు చేస్తున్నారని వెల్గటూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి ఆరోపించారు. ఎండపల్లి మండలం ముంజంపల్లి, మారేడ్‌పల్లి గ్రామాల్లో ఎండుతున్న పొలాలను ఆదివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరిశీలించి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం దారుణమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంటలకు నీరు లేక పంటలు ఎండిపోతే రైతుల పక్షాన పోరాటం చేసిన ఘనత ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌దని, పదేళ్లు అధికారంలో ఉండి ఈ సమస్యకు పరిష్కారం చూపకుండా ఇప్పుడు విమర్శిస్తున్నారన్నారు. పంటలకు సాగునీరు అందించే బాధ్యత ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ తీసుకుంటారని తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో ఓట్ల కోసమే నాటాకాలాడుతున్నారన్నారు. కార్యక్రమంలో బాలసాని మల్లేశం, సురేష్, రమేష్, విజయ్, గెల్లు శ్రీనివాస్, అనిల్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, మహేశ్, రైతులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా లోక బాపురెడ్డి



బాపురెడ్డి

కథలాపూర్: బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జీగా కథలాపూర్ మండలానికి చెందిన మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి లోక బాపురెడ్డిని నియమించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా సీనియర్ నేతలను ఇన్‌ఛార్జీలుగా నియమిస్తూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉత్తర్వులు జారీ చేశారు. లోక బాపురెడ్డి నియామకంతో వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా రాజరాజేశ్వస్వామి జాతర

కోరుట్ల రూరల్: మండలంలోని కల్లూర్ గుట్టపై ఉన్న రాజరాజేశ్వర స్వామి జాతర ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేకపూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు. స్వామి వారి కల్యాణం వైభవంగా జరిగింది. భక్తులకు అన్నదానం చేశారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, చీటి వెంకట్రావు, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండో గోదాం ప్రారంభించిన ఎమ్మెల్యే

మండలంలోని నాగులపేటలో యోఖీన్‌పూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్మించిన ఎరువుల గోదాంను ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సోమవారం రాత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, వైస్ ఎంపీపీ చీటి స్వరూపారాణి, సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి నర్సారెడ్డి,నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా గాయత్రి



గాయత్రి

కోరుట్ల: పట్టణానికి చెందిన నీలి గాయత్రి బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఈ మేరకు మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి సోమవారం గాయత్రికి నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన ఎంపీ ధర్మపురి అర్వింద్, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రావు, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ అభివృద్ధికి ఎల్ల వేళలా కృషి చేస్తానని గాయత్రి పేర్కొన్నారు.

కోటిలింగాలలో హుండీ లెక్కింపు



హుండీ లెక్కిస్తున్న సిబ్బంది, విద్యార్థినులు

వెల్గటూర్ : మండలం కోటిలింగాల లోని కోటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం హుండీ లెక్కించారు. ఆరు నెలలకు ఆలయ హుండీ ఆదాయం రూ.4.40 లక్షలు వచ్చిందని ఆలయ ఈవో కాంతారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ సుజాత, విద్యార్థులు, ఆలయ అర్చకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దుబ్బరాజన్న జాతర టికెట్ల ఆదాయం లెక్కింపు

సారంగాపూర్: దుబ్బరాజన్న జాతర బ్రహ్మోత్సవాల్లో స్వామివారి అర్చనలు, అభిషేకాలు, కల్యాణం, అన్నపూజ, నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పణ, కొబ్బరికాయలు కొట్టడం, కోడె మొక్కులు, గండదీపం, గజాశూలం, లడ్డు, ప్రసాదాల అమ్మకాల ద్వారా ఐదు రోజుల్లో రూ. 25,65,062 ఆదాయం వచ్చినట్లు ఈవో అనూష తెలిపారు. నేడు ఆలయ ఆవరణలో లెక్కించనున్నట్లు ఈవో పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఇబ్రహీంపట్నం: మండలంలోని కొజన్‌కొత్తూర్ గ్రామానికి చెందిన దొడ్ల బాజన్న అక్రమంగా ట్రాక్టర్‌లో ఇసుక రవాణా చేస్తుండగా సోమవారం ఉదయం పట్టుకున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు. మండలంలోని ఓబులాపూర్ గోదావరి నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా తన ట్రాక్టర్‌లో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకుని ఇసుక ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ముడుపు విప్పిన చెరుకు రైతులు

కొండగట్టు: ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ సాధన సమితి ఆధ్వర్యంలో గతంలో అంజన్నకు కట్టిన ముడుపు మొక్కును సమితి అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆలయానికి చేరుకుని విప్పారు. చక్కెర ఫ్యాక్టరీని తెరిపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు రావడం శుభ పరిణామమన్నారు. అంజన్న దయతో ఫ్యాక్టరీ పునఃప్రారంభం కావాలని మొక్కుకున్నారు. రైతు సంఘం నాయకులు చెన్నమనేని శ్రీనివాసరావు, సత్యంరెడ్డి, కరన్, శ్రీనివాస రెడ్డి, ఆనందరెడ్డి, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్యశాస్త్ర అధ్యాపకుడికి డాక్టరేట్

జగిత్యాల: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌రెడ్డికి డాక్టరేట్ లభించింది. శ్రీనివాస్‌రెడ్డి బ్యాంకింగ్ వ్యవస్థ యొక్క సామాజిక బాధ్యత పబ్లిక్ సెక్టార్, ప్రైవేట్ సెక్టార్ బ్యాంకుల సామాజిక బాధ్యత యొక్క తులనాత్మక అధ్యయనం అనే అంశంపై పరిశోధనకు శ్రీ రామనందతీర్థ మరాఠ్వాడ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేశారు . ఈ సందర్భంగా మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

ఓట్ల కోసమే ప్రధానిపై విమర్శలు

ధర్మపురి: ఓట్ల కోసమే ప్రధాని నరేంద్రమోదీపై కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తున్నారని బీజేపీ నాయకులు అన్నారు. సోమవారం పట్టణంలో గాంధీ విగ్రహం వద్ద మాట్లాడారు. మోదీకి కుటుంబం లేదని విమర్శించిన కాంగ్రెస్ నాయకులకు దేశ ప్రజలే తన కుటుంబమని ప్రధాని సమాధానమిచ్చారన్నారు. మూడోసారి మోదీ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని గుర్తు చేసారు. కార్యక్రమంలో నాయకులు లవన్‌కుమార్, గంగారాం, శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజాపాలన సేవా కేంద్రాల్లో భారీగా జనం

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రంలో గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకాల్లో తప్పుల సవరణకు భారీగా జనంతో నిండిపోయింది. గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన సమావేశాల్లో గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకాలకు దరఖాస్తు చేసుకున్నారు. అందులో వివరాలు తప్పుగా నమోదు చేయడంతో పథకాలకు లబ్ధిపొందలేకపోతున్నారు. దీంతో వాటిని సవరణ చేసుకునేందుకు ప్రజాపాలన సేవా కేంద్రం ఏర్పాటు చేయడంతో మండల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ఆన్‌లైన్‌లో సవరించుకుంటున్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం



మల్యాల: పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణిని ఆస్పత్రికి తరలిస్తుండగా, నొప్పులు అధికం కావడంతో 108 సిబ్బంది పురుడు పోశారు. మండలంలోని బల్వంతాపూర్ గ్రామానికి చెందిన షేక్ హసీనా బీ(26) పురిటి నొప్పులతో బాధపడుతుండగా, సోమవారం రాత్రి గర్భిణిని బల్వంతాపూర్ నుంచి 108లో జగిత్యాల మాతాశిశు ఆస్పత్రికి తరలిస్తుండగా, నూకపల్లి శివారులోకి రాగానే పురిటినొప్పులు అధికమయ్యాయి. 108 వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపి, ఈఎంటీ జ్యోతి, పైలట్ ఎల్.అనిల్, ఆశ కార్యకర్త సుమలత సహకారంతో పురుడుపోశారు. ఇప్పటికే ఇద్దరు అబ్బాయిలు, ఒక కూతురు కాగా, నాలుగో కాన్పులో 3.25 కిలోల బరువుతో మగ శిశువు జన్మించాడు. సమయస్ఫూర్తితో గర్భిణికి పురుడుపోసిన 108 సిబ్బందిని స్థానికులు అభినందించారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

మేడిపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దొనకంటి ఉమాదేవి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. సమావేశానికి పూర్తి స్థాయిలో సభ్యులు హాజరు కాకపోవడంతో సాదాసీదాగా కొనసాగింది. మేడిపల్లి, బీమారం రెండు మండలాల్లోని కొందరు ఎంపీటీసీలు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో కొండాపూర్ ఎంపీటీసీ మ్యాకల రాజు మాట్లాడుతూ కొండాపూర్ ఊర చెరువు లోకి వరద కాలువ తూం ద్వారా నీటిని నింపాలని కోరారు. మిగతా సభ్యులు ఎవ్వరూ సమస్యల ప్రస్తావన తీసుకురాలేదు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఎంపీటీసీలు, అధికారులను సన్మానించారు. సమావేశంలో తహసీల్దార్లు వసంత, రవికిరణ్, ఎంపీడీవో చిరంజీవి, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఉద్యోగ అవకాశాలు

జగిత్యాల: జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించడం కోసం ఈనెల 13 న ఉదయం 10.30 నుంచి 2 గంటల వరకు ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంప్లాయిమెంట్ అధికారి సత్తమ్మ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గూగుల్‌పే కంపెనీలో 30 సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఖాళీలున్నాయని, ఆసక్తి గల వారు హాజరై అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

ఐస్‌క్రీం ఫ్యాక్టరీల్లో అధికారుల తనిఖీ

మెట్‌పల్లి: పట్టణంలోని పలు ఐస్‌క్రీం ఫ్యాక్టరీల్లో సోమవారం మున్సిపల్ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భగా పలువురు వ్యాపారులు లైసెన్స్‌లు లేకుండా ఫ్యాక్టరీలను నిర్వహించడంతో పాటు తయారు తేదీ, గడువు తేదీలు ముద్రించడం లేదని గుర్తించి వారికి జరిమానా విధించారు. అలాగే పలు కిరాణా దుకాణాల్లో తనిఖీచేసి నిషేధిత ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు.

నిరుపేద యువతి వివాహానికి సాయం

మల్యాల: మండల కేంద్రానికి చెందిన నిరుపేద దళిత యువతి వివాహానికి మల్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కటుకం వినయ్ 50కిలోల బియ్యంతోపాటు పట్టుచీర అందజేశారు. యువతి తల్లి, తండ్రి అనారోగ్యంతో మృతిచెందగా, ఈ నెల 13న జరగనున్న యువతి వివాహానికి తనవంతుగా సాయం చేశానని వినయ్ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ మండలాధ్యక్షుడు సతీశ్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు శనిగరపు తిరుపతి, నక్క అనిల్ పాల్గొన్నారు.

సామాన్యులపైనే చర్యలా..?

కోరుట్ల: కోరుట్ల మున్సిపల్ అధికారులు కేవలం సామాన్యులపైనే చర్యలు తీసుకుంటున్నారని, టౌన్‌ప్లానింగ్ నిబంధనలు పట్టించుకోని పెద్దలకు ఎలాంటి కూల్చివేతలు లేవని కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఓ సామాన్యుడి ఇల్లును కూల్చివేసిన అధికారులు రియల్టర్లు నిబంధనలు విస్మరించి అక్రమంగా ప్లాట్లు అమ్ముతున్నా పట్టించుకోవడం లేదన్నారు. అందరికి ఒకే రీతిలో స్పందించాలని ఆయన అధికారులు, చైర్మన్‌ను కోరారు.

నూతన అధ్యక్షుడికి అభినందనలు

జగిత్యాల: తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోగ శశిధర్, నాగేందర్‌రెడ్డి అభినందించారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

రాయికల్: మండలంలోని ఇటిక్యాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సోమవారం మాజీ ఉప సర్పంచ్ కడార్ల చంద్రశేఖర్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఆదిరెడ్డి, హెచ్ఎం సదాశివ్, ఉపాధ్యాయులు రాజేశం, సీఎం శర్మ, రమేశ్, శాంతకుమారి పాల్గొన్నారు.

ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సన్మానం

కోరుట్ల: పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ కరాస్పాండెంట్ తుమ్మనపెల్లి సత్యనారాయణ ట్రస్మా రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో పట్టణంలోని పలు ప్రైవేట్ హైస్కూల్స్ కరస్పాండెట్లు సోమవారం సత్యనారాయణను సన్మానించారు. ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి, ట్రస్మా అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని సత్యనారాయణ పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రాస్మా జిల్లా కార్యదర్శి బండి మహదేవ్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు చౌకి రమేశ్, కుదెల్ రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు హోలీ వేడుకలు

కోరుట్ల: పట్టణంలోని స్నేహం కిట్టి పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ముందస్తు హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రంగులు చల్లుకుని ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో గంప రమాదేవి, కముటాల అనితాదేవి, పాలపు స్వప్న, లక్ష్మి, మాధవి, సుజాత, రమాదేవి, ఉదయ చంద్రిక, అర్చన, రమ్య, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.